కథాకాలం : జూన్ 1983

# గుండ్రడ "బల్ల"

"ధరలూ? ధరలూ! మీరెందుకలా పెరిగిపోతున్నారు?"

"కారణం పాలకులు"

"పాలకులూ : పాలకులూ మీరు ధరలెందుకు తగ్గించడం లేదు?"

"కారణం ద్రవ్యోల్బణం"

"ద్రవ్యోల్బణమా ద్రవ్యోల్బణమా నువ్వెందుకలా బలిసిపోతున్నావ్''

"కారణం గుప్త ధనం"

"గుప్త ధనమా! గుప్తధనమా! నువ్వెందుకు చావటంలేదు''

"కారణం గుత్తపెట్టుబడి దారులు''

"గుత్త పెట్టుబడి దారులూ గుత్త పెట్టుబడి దారులూ! మీరిందుకు గుప్తధనం మేడలు వేస్తున్నారు,"

"కారణం పరపతి విధానంలో లోపాలు"

"పరపతి విధానం: పరపతి విధానం! నువ్వెందుకు లోపాలు కోపాలతో ఉన్నావ్!''

"కారణం బ్యాంకులు''

''బ్యాంకులూ! బ్యాంకులూ! మీరెందుకలా పరపతి విధానం బిగపెట్టుక్కూర్చున్నారూ"

"కారణం అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు"

''అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులూ అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులూ మీరెప్పుడూ బాగుండరేం"

"కారణం ఐ.ఎమ్. ఎఫ్, వరల్డ్ బ్యాంక్ వగైరా అంతర్జాతీయ ఆర్థిక సహాయ సంస్థలు.''

"అంతర్జాతీయ ఆర్థిక సహాయ సంస్థలు అంతర్జాతీయ ఆర్థిక సహాయ సంస్థలూ, మీరెందుకు చెలగాటాలాడుతున్నారు?"

"కారణం అమెరికా''

''అమెరికా అమెరికా నీ కెందుకీ దుర్బుద్ధి"

"కారణం-రష్యా''

"రష్యా రష్యా నీ కివేం పొయ్యేకాలం?"

"కారణం-అమెరికా''

"అమెరికా, అమెరికా నీకిదేం రోగం"

"కారణం.రష్యా''

''రష్యా, రష్యా నీకిదేం సర్దా"

"కారణం అమెరికా"

".... .... ...."

''.... .... ..."

ఇలా వీడని వాడూ ...వాడని మరోడూ .... మరోడని ఇంకొకడూ.... ఇంకొకడని వేరొకడు ... వేరొకడని ఇదీ.... ఇదని అదీ.... అతని ఇదీ.... ఇదనీ ....

ఆ....ఆహా భూమి గుండ్రంగా వుంది.

ఏ సమస్యకైనా భూమి గుండ్రంగానే ఉంది !!!